## కిమ్ కాలమ్?

భూమి వయొలిన్ మీద
వదులొదులుగా పడుకున్న నది తీగలని
లాగి బిగించి శ్రుతి చేయడానికొస్తుంది
వానాకాలం

అరచేతుల అద్దాల్లో
చలిమంటలు చాచిన నాలుకలను చూసుకోడానికి
హిమాలయాల మీది నుంచి
పొగమంచు రెక్కలతో ఎగురుతూ వస్తుంది
శీతాకాలం

పిడుగుల్లాంటి అడుగులతో,
సూర్యుడి నుంచి వేలాడే నిప్పుల నిచ్చెన మీద
నేలకి దిగి వస్తుంది ఎండాకాలం

చిగురుటాకుల చిరు సుఖాసనాల మీద కూర్చుని
వగరు కోయిలల 'వారేవా'లు వినడానికి
ప్రాచీన కావ్యాల పద్య ఉద్యానవనాల లోంచి
పల్లెటూరి అమ్మాయిల పరికిణీ కుచ్చిళ్ళల్లో దాక్కుని
ఎలా వస్తుందో వస్తుంది వసంతకాలం

సమస్త రుతువులనీ సంహరించడానికి
పన్నెండు పొరల చర్మాన్ని ఫలితవర్ణాల్లో ప్రదర్శిస్తూ
కేలండర్‌లా కామరూపం ధరించి వస్తుంది- కాలం!

పురుగుపట్టి కంకి రాలిపోయిన
ఆ పొలంలో,
లాకౌట్ బోర్డు పెట్టి ఏ.సీ. గదిలో
నిద్రపోతున్న ఈ ఫ్యాక్టరీలో,
అరుణ త్యాగ పుష్పాల రేకులు
అలా వీధుల్లో రాలిపోతున్న ఆ దేశంలో,

నగరం నడిబజార్లలో
నాగజెముళ్ళు మొలుస్తున్న
ఈ రాష్ట్రంలో
ఇది ఏ కాలం?
ఫిడేలు ఫిరంగై మోగిన తరువాత
ఫిరంగి ఫిడేలై తీగసాగుతుందే...
అది ఒక్కటే నా కాలం!

— దేవిప్రియ

### తెలుగు కథాసమితి (న్యూజెర్సీ)వారి 1986 మినీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# బంగారు గాజులు

ఎస్. పద్మావతి

ఏవండోయ్ ఇప్పుడా! రావడం మీ కోసం గంటనుండి ఎదురు చూస్తున్న, ఇదిగోండి సంచి త్వరగా కూర గాయలు పట్టండి అవతల మా అమ్మవాళ్ళు వచ్చారు అంటూ సంచి అందించి ఎంత వేగంగా వచ్చిందో అంత వేగంగా లోపలికి వెళ్ళిపోయింది రాజ్యం అని పిలవబడే రాజ్యలక్ష్మి.

"ఆఫీసునుండి వచ్చిన భర్తకు అలసిపోయివుంటాడు కదా! కాస్త ప్రేమగా కాఫీ ఇద్దాం అని తెలియదుకాని కూరగాయల సంచి ఇవ్వడం మాత్రం బాగాతెలుసు" అనుకుంటూ వస్తున్న కోపాన్ని దిగమింగి లాంఛనప్రాయంగా అత్తగారిని పలకరించి బయట పడ్డాడు సదాశివ రావు.

ఆనందంగా సినిమాకి వెళ్తున్న జంటలని బిజీగా తిరుగుతున్న మనుష్యుల్ని చూస్తూ నెమ్మదిగా నడవ సాగాడు. కూరగాయలను గీచి గీచి బేరమాడి తక్కువ రేటు వున్నచోటకొని సంచిలో వేసుకొని నడుస్తున్న సదాశివరావు హఠాత్తుగా ఆగిపోయాడు. అతని దృష్టినాకర్షించి వస్తున్న ఎర్రటికాగితంతో చుట్టబడిన చిన్నఅట్టపెట్టె. నెమ్మదిగా అక్కడికి సమీపించి చుట్టూ పరికించి చూశాడు. ఎవరూ అతన్ని గమనించలేదు ఎవరి పనుల లో వారువున్నారు. సదాశివరావు గబుక్కున వంగి అట్ట పెట్టెను జేబులో వేసుకొని ఏమి ఎరుగని వాడివలె ప్రక్కనే వున్న షాపులో కోడిగ్రుడ్లను బేరమాడసాగాడు.

ఇంతలో సన్నగా పీలగావున్న ఒకవ్యక్తి ఆయాసంగా రొప్పుతూ వచ్చి ఆ చుట్టుపక్కల వెతకనారంభించాడు నిరాశగా నిట్టూర్పుతూ, తన నిస్సహాయతకు బేలగా కన్నీళ్లు కార్చసాగాడు.

సదాశివరావుకి గ్రుడ్లు ప్యాక్‌చేసి ఇస్తూ ఆ వ్యక్తిని గమనించిన షాప్ యజమాని "ఏం పోగొట్టుకున్నారు" అని అడిగాడు.

ఆ వ్యక్తి కన్నీళ్లను తుడుచుకుంటూ ఏడుపుగొంతుతో సార్! నెలక్రితం మా అమ్మకి మందులకి డబ్బులేక మా చెల్లి గాజులు సేఠ్‌గారి వద్ద తాకట్టు పెట్టి వడ్డీకి డబ్బు తీసుకెళ్లాను. నా చెల్లెలు అత్తగారు గాజుల కోసం గొడవ పెడుతుంటే వారం రోజులు నానా తంటాలుపడి అప్పుతెచ్చి డబ్బుకట్టి గాజుల్ని విడిపించుకొని వెళ్తూ గంట క్రితం ఇక్కడే పోగొట్టుకున్నాను సార్!

ఇప్పుడు వట్టి చేతుల్తో ఇంటికి వెళ్ళి నా ముఖం ఎలాచూపను. గాజుల కోసం అత్తగారు పుట్టింటికి తరమడంతో ఇక్కడే వుంటున్న నా చెల్లెలు, నేను గాజులు తెస్తే అత్తవారింటికి వెళ్ళచ్చు అనుకుంటున్న దానికి ఏం సమాధానం చెప్పాలి. గాజులు వుంటేనేగాని ఇంట్లోకి రావద్దన్నదే అత్తగారు" ఇప్పుడెలా "దాని సంసారం నిలువునా కూలిపోతుంది సార్!" అని గొణుక్కుంటూ సదాశివరావుని చూస్తూ "సార్! మీరేమైనా చూశారా ఆ పెట్టెను అడిగాడు.

అప్పటికే సదాశివరావు ఆనందంతో ఉక్కిరి బిక్కిరి కాసాగాడు. ఆ పెట్టెలో బంగారు గాజులున్నాయా! ఆహా! ఈరోజు ఎంతదృష్టం! పొద్దున్నే పాలు తేవడం కోసం నిద్రలేపేది రాజ్యమే కదా! ఏమైనా లేచిన వేళా విశేషం అని మనస్సులో పొంగిపోతూ.

"అబ్బే అలాంటిదేం చూడ లేదే అని ఆ వ్యక్తికి చెప్పి గ్రుడ్లకి డబ్బు చెల్లించి వడివడిగా సంతోషంగా అడుగు లేయసాగాడు.

కొద్ది దూరం పోయిన తరువాత తనను అనుసరించి వస్తున్న ఒక వ్యక్తిని గమనించాడు. సదాశివరావు వెనక్కి తిరిగి చూస్తే దగ్గరికి వస్తు ఆగమన్నట్లు సైగ చేశాడు, ఆ వ్యక్తి.

సదాశివరావుని భయం ఒక్కసారిగా ఆవరించింది. "కొంపతీసి నేను ఆ గాజులు దొరికితే తీయడం చూశాడా: ఏమిటి: ఇది తలుచుకున్న వెంటనే సన్నటి వణుకు ప్రారంభమైంది అతని శరీరంలో.

ఆ వ్యక్తి సదాశివరావు దగ్గరగా వచ్చి "మీరా గాజులు తీయడం నేను చూశాను" సూటిగా అన్నాడు.

ఒక్కసారిగా గుండె ఆగినంత పనయ్యింది సదాశివరావుకి "నా అంచనా కరెక్టే అయ్యింది, ఇంతకీ ఇతను నేను గాజులుతీసుకోవడం చూశానంటున్నాడు. మరా వ్యక్తికి ఎందుకు చెప్పలేదు అని (ఆలోచిస్తూ నిల్చున్నాడు) ఆలోచించసాగాడు.

ఇంతలో అతను "మీరు ఆలోచించే దేమిటి నాకు తెలుసు సుమారు వెయ్యిరూపాయల విలువైన గాజుల్ని సొంతం చేసుకున్నారు. మీక్షేమం కోరి నేను ఈ విషయం బయట పెట్టలేదు. అందువల్ల గొడవ లేకుండా చెరిసగం తీసుకుందాం. గాజులు మీరు వుంచుకోండి నాకు అయిదువందలు ఇవ్వండి చాలు అన్నాడు.

సదాశివరావు కొంచెం సేపు ఆలోచించాడు. అయిదువందల రూపాయలు ఇవ్వాలంటే బాధగావున్నా. ఇవ్వకపోతే అసలుకే మోసం వస్తుందని ఆ రోజే తీసుకున్న జీతంనుండి అయిదువందనోట్లను తీసిచ్చాడు.

"రాజ్యం"! గుమ్మంలో నుంచే కేకేస్తూ వచ్చి భార్యకు సంచి అందించి "నీకేం తెచ్చానో చెప్పుకో" ఉషారుగా అన్నాడు సదాశివరావు.

"ఏముంటుంది ఈరోజే జీతాలుగా వీరో, జాకెట్

ముక్కో తెచ్చుంటారు అంది, అంతకన్నా ఇంకేం తెస్తారు అన్నట్లుగ్గా చూస్తూ.

జేబులోనుండి అట్టపెట్టెను తీసి ఆమె మొహం ముందు ఆడిస్తూ "నో! నో! అవేమీకాదు. ఇవేమిటను కున్నావ్. బంగారపు గాజులు అన్నాడు. (సదాశివరావు)

అంతే ఒక్కసారిగా వెయ్యి సూర్యుళ్లకాంతి ప్రత్యక్ష మైంది రాజ్యం మొహం మీద, సంతోషంతో "ఎక్కడి వండీ! ఎప్పుడు వెయించారు చూపించండి", అంటూ తొందరపెట్టసాగింది.



ఆమె తొందరకి నవ్వుదుని అట్టపెట్టె మూత తీశాడు సదాశివరావు. అప్పటివరకు ఆతృతతో ఎదురు చూస్తూన్న రాజ్యం వెలుగుతున్న మొహం నల్లగా మాడి పోయింది. వెంటనే

"ఏమిటండీ ఈ పోకోళం: బంగారు గాజులని చెప్పి ఈ పాతప్లాస్టిక్ గాజులు తీసుకొస్తారా, నన్ను ఫూల్ వెయ్యడానికి, అయినా ఇది ఏప్రియల్ నెలన్నా కాదు కదా"! అంటూ రుసరుసలాడింది. ఆశ్చర్యంగా చూస్తు న్న సదాశివరావు కళ్లకి గాజుల క్రింద వున్న కాగితం కనబడింది. తీసి లోలోపల చదవసాగాడు.

"మీ పేరేమిటో తెలియదుకాని మీకిప్పటికే తెలిసి పోయిందనుకుంటాను మేం చేసిన మోసం. మేము అంటే గాజులు పోయినవని ఏడ్చుకుంటూ చెప్పిన వ్యక్తి నేను, ఇద్దరం తోడుదొంగలం ఒక విధంగా మీరూ దొంగే; దొరికినవస్తువు ఎవరిదో తెలిసికూడా ఇవ్వక పోవడం నేరమేకదా! మనుష్యుల బలహీనతని వాడుకుని నాటకమాడుతూ డబ్బు సంపాదించి జీవనాన్ని గడుపు మన్నాం మేం "దురాశ దుఃఖం చేటు" సామెత గుర్తుంచుకోండి శలవ్.

ఏమిటండీ ఆకాగితం అంటూ అడుగుతున్న రాజ్యాన్ని నిలువుగుడ్లేసుకుని చూడసాగాడు ఫూర్ ఫెలో సదాశివరావు. ●



## రాగరాజుకు అక్షరాంజలి

శ్రీరామునిపై భక్తి
గాన గీతాలపై రక్తి
ఇచ్చెనుగదా నీకు ముక్తి
ఏ రాజులను కోరలేదు భుక్తి //త్యాగరాజా//

సంగీతం నీ ఉచ్ఛ్వాసం
సాహిత్యం నీ నిశ్వాసం
జీవితమే సుస్వరమై
నిరాడంబరత పల్లవిగా //త్యాగరాజా//

పొంగులెత్తె కర్ణాటక సంగీతం
పులకరించె నీ పాటకు ఆ దైవం
సరిగమలే రసధునులై
ప్రవహించెను నీ నరనరాన //త్యాగరాజా//

నీ సుధారాగ కంఠ
నాదశారదా న
నారదుడవో, తుంబురుడవో
రూపుదాల్చిన కవృపివో //త్యా//

ఇలపై ...యిగువేల పదాలు
నీలయాంచిత కీర్తికి పతాక
తెలుగుతల్లి నిన్ను గని
వెలుగు పొందె గ

—పర. ... ధనంజయ